ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 31.8। కనిష్ఠం 13.2
ఆదిలాబాద్
జిల్లా వార్తలు
5
సోమవారం 24 నవంబరు 2025





మాట్లాడుతున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్



బాబా చిత్రపటం వద్ద పూజలు చేస్తున్న కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల్ శంకర్

సత్యసాయి బోధనలు ఆచరిస్తేనే..
సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం

- కలెక్టర్ రాజర్షి షా
- జిల్లాకేంద్రంలోని కైలాస్‌నగర్‌లో సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు
- పెద్దసంఖ్యలో పాల్గొన్న భక్తులు

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): భగవాన్ సత్యసాయి బాబా బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరిస్తేనే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొంటుందని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని కైలాస నగర్‌లో ఏర్పాటు చేసిన సత్యసాయి బాబా శత జయంతి మహోత్సవాల్లో ఎమ్మెల్యే పా యల్ శంకర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ ప్రతినిధులు కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల్ శంకర్‌లను శాలువాలతో సన్మానించి బాబా చిత్రపటాన్ని వారు ఈ సందర్భంగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... భగవాన్ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా అన్ని కులాలు, మతాలకు అతీతంగా ప్రేమ, సేవ, మానవత్వం బాబా సందేశమని, ఆయన సేవా ధ్యేయాన్ని ప్రభుత్వం గుర్తించి అధికారికంగా జయంతి వేడుకలను నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ... భగవాన్ సత్యసాయి బాబా బోధనలు లక్షలాది మందిని మానవత్వ మార్గంలో నడిపించాయని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా 140 దేశాల్లో ఆయన జన్మదినం ఘనంగా నిర్వహించడం విశేషమని పేర్కొన్నారు. ఆదిలాబాద్‌లో సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఏర్పాటు కోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు. రిమ్స్‌లో ప్రతీరోజు కొనసాగుతున్న అన్నదానం ఎంతోమందికి ఉపయుక్తంగా మారిందన్నారు. ఈ శతాబ్ది వేడుకల్లో డీవైఎస్‌వో శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, మున్సిపల్ కమిషనర్ రాజు, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

- జాతి కోసం ముందు ఉంటాం: ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు పటేల్, కోవ లక్ష్మి
- లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలంటూ ఆదివాసీ సంఘాల ప్రతినిధుల తీర్మానం
- ఉమ్మడి జిల్లాతో పాటు భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాలు, అలాగే మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌ల నుంచి తరలివచ్చిన ఆదివాసీలు
- ఆకట్టుకున్న గోండుల గుస్సాడీ నృత్యం, కొమ్ము నృత్యం ప్రదర్శనలు
- అడిషనల్ డీజీ మహేష్ భగవత్‌తో పాటు కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌస్ ఆలం, ఎస్పీ అఖిల్ మహాజన్‌ల ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు
- ఉట్నూర్‌లో ఆదివాసీల ధర్మయుద్ధం మహాసభ సక్సెస్

లంబాడీలను తొలగించే వరకు..
ఆదివాసీల ధర్మయుద్ధం

7 లో

కదంతొక్కిన ఆదివాసీలు..







1) పెద్దసంఖ్యలో సభకు హాజరైన ఆదివాసీలు
2) కొమ్మునృత్య ప్రదర్శన ఇస్తున్న భద్రాద్రి కొత్తగూడెం ఆదివాసీలు
3) గోండుల గుస్సాడీ నృత్య ప్రదర్శన ఇస్తున్న ఆదిలాబాద్ జిల్లా ఆదివాసీ



- సోనాల మండలంలోని పార్డి(బి) రాజ్‌సెంటర్ నుంచి తరలి వెళ్తున్న ఆదివాసీలు

సభకు భారీగా తరలిన ఆదివాసీలు

బోథ్ రూరల్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): ఉట్నూర్ మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఆదివాసీ ధర్మ యుద్ధం మహాసభకు బోథ్, సోనాల మండలాల నుంచి ఆదివాసీలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. దీనిలో భాగంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక ఆదివాసీ సంఘాల ప్రతినిధులు ముందస్తుగా పిలుపు ఇవ్వడంతో ఆదివాసీలు సమావేశానికి ఉదయమే తరలి వెళ్లారు. పార్డి(బి) రాజ్‌సెంటర్ నుంచి గ్రామపటేల్ అమృతరావు, దేవారిజైతు, మహాజన్ మదన్, ఎం.భూమన్నలతో పాటు పలు గ్రామాల ఆదివాసీలు, తదితరులు తరలివెళ్లారు.

ఇళ్లపై నుంచి విద్యుత్ తీగలు

- ఫిర్యాదు చేసినా.. పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది
- సాయిలింగి వాసులకు తప్పని తిప్పలు

6



ఎంపికైన జట్టుతో కార్యక్రమ ముఖ్య అతిథులు

ఉమ్మడి జిల్లా జూనియర్ వాలీబాల్
బాలబాలికల జట్ల ఎంపిక

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆదిలాబాద్ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాలబాలికల వాలీబాల్ జట్ల ఎంపిక పోటీలను ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించారు. ఎంపికైన జట్లు సిరిసిల్లలో ఈనెల 29 నుంచి వచ్చే నెల 2వరకు జరగనున్న రాష్ట్రస్థాయి జూనియర్ బాల బాలికల వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమ ముఖ్యఅతిథిలుగా డిగ్రీ కళాశాల సూపరింటెండెంట్ టి.కరుణాకర్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర పాల్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మైలారం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బోరే యాదగిరి పాల్గొన్నారు.



నార్నూర్‌లో బోసిపోయిన మార్కెట్

తుడుందెబ్బ ఆధ్వర్యంలో
మార్కెట్ బంద్ ప్రశాంతం

నార్నూర్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఆదివారం ఉట్నూర్‌లో ఆదివాసులు పెట్టిన దర్మ యుద్ధ సభకు నార్నూర్ తాడిహత్నూర్, గాదిగూడ, లోకారి తదితర గ్రామాల మార్కెట్ వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. అంతకుముందు పోలీసు సిబ్బంది కూడా పటిష్ఠమైన బందోబస్తు చర్యలు చేపట్టారు.



నర్సాపూర్(జె) గ్రామ పంచాయతీ



- అధ్వానంగా ఉన్న లక్షేటిపేట రోడ్డు

ప్రకటనలకే..
నజరానాలు!

- ఏకగ్రీవ పంచాయతీలకు అందని ప్రోత్సాహకాలు
- ప్రభుత్వ ప్రకటన కార్యరూపం దాల్చేనా?

ఉట్నూర్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): ఏకగ్రీవ గ్రామ పంచాయతీలకు ప్రోత్సాహకాలు ఇస్తామం టూ ప్రకటిస్తున్న ప్రభుత్వాల ప్రకటనలు ఇప్పటికీ కార్యరూపం దాల్చడం లేదు. ప్రభుత్వం అందిస్తాం అన్న ప్రోత్సాహక ప్రకటనల కోసం ఎదురు చూస్తున్న గ్రామీణ ప్రజల ఆశలు నెరవేరలేదు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం నజరానాలు ఇవ్వకపోగా.. రెండేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం సైతం ఇవ్వక పోవడం శోచనీయమని.. తద్వారా గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు నిలిచి పోయాయని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికీ అందని నజరానాలు

2013-14లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పంచాయతీలకు అప్పటి ప్రభుత్వం ఒక్కొక్క ఏకగ్రీవ పంచాయతీకి రూ.9.20 లక్షలు నజరానాగా అందించారు. అదే ఆశతో గ్రామీణులు 2018-19లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో జిల్లాలో 468 గ్రామ పంచాయతీలు ఉండగా ఉట్నూర్ గ్రామ పంచాయతీ మినహా 467 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగడంతో 162 గ్రామ పంచాయతీలలో ప్రజలు సర్పంచ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉట్నూర్ మండలంలో 35 గ్రామ పంచాయతీలకు గాను నర్సాపూర్(జె), చెరువూగెడం, మారుగూడ, శ్యామ్‌నాయక్ తండా, తాండ్ర, బాబాపూర్, లక్షేటిపేట, కామాయిపేట్, మత్తడిగూడ, కన్నాపూర్, గంగాపూర, సాకెరజె, చింతకర్ర, గన్‌పూర్, జమాల్ తండా, కుమ్మరితండా, ఇంద్రవెల్లి మండలంలో దేవాపూర్, హర్కాపూర్‌తండా, మెండపల్లి, పిప్రి, పిట్టబొంగరం, సమక్క, తుమ్మగూడ, ఏమాయి కుంట, గట్టేపల్లి, నార్నూర్ మండలంలో బేతల్‌గూడ, గంగాపూర్, జాండ, ఖైర్‌దాట్వా, కంపూర్, మహాగావ్, గాదిగూడ మండలంలో కాండో, కునికాస, లోకారిబి, రాంపూర్, రోమన్‌కాసా, సాంగ్వి పంచాయతీలకు సర్పంచ్‌లను ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదిలాబాద్ మండలంలో చించుఘాట్, పెద్దమాలే బోరేగాం, దిమ్మ, లోహారా, ఖండాల, యశ్వంత్‌గూడా, చిట్యాల బోరి, హతిఘాట్,

మిగతా.. 6లో



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

భీమన్న ఆలయ నిర్మాణానికి కృషి : ఎమ్మెల్యే

ఆదిలాబాద్ రూరల్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అంకోలి తంతోలికి వెళ్లే రహదారిలో ఉన్న భీమన్న దేవుని ఆలయం నిర్మాణం కోసం తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆలయం వద్ద రూ.5 లక్షలతో నిర్మించే షెడ్డు నిర్మాణ పనులకు ఆదివారం ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. అదేవిధంగా షెడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు అందుబాటులో తీసుకువచ్చేలా అధికారులు కృషి చేయాలన్నారు. బీజేపీ నాయకులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షను ఆదివారం జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించారు. ఉదయం 9.30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12.30 నిమిషాలకు పరీక్ష కొనసాగింది. 748 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకోగా.. వారి కోసం జిల్లా కేంద్రంలో మూడు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, బాలక్ మందిర్, ప్రభుత్వ హైస్కూల్ నెం.2 కేంద్రాల్లో పరీక్ష జరిగింది. ఉదయం 9 గంటలకే విద్యార్థులు వారి కేంద్రాలకు చేరుకొని హాల్ టికెట్లను సరి చూసుకున్నారు. తల్లిదండ్రులు పిల్లల వెంట వచ్చి వారిని వదిలి పరీక్ష ముగిసే వరకు అక్కడే వేచి ఉన్నారు. కాగా పరీక్షకు 748 మందికి 728 హాజరై 20 మంది గైర్హాజరైనట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి డీఈవో రాజేశ్వర్ తెలిపారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.

డీసీసీ అధ్యక్షుల నియామకంపై హర్షం

నార్నూర్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం ఆదిలాబాద్‌కు జాదవ్ నరేష్, కుమ్రం భీం ఆసిఫాబాద్‌కు ఆత్రం సుగుణ, నిర్మల్ జిల్లాకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌లను డీసీసీ అధ్యక్షులుగా నియమించడంపై కాంగ్రెస్ నాయకులు సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి, బి.గజానంద్ నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు దేవ్‌రావు లోకండే హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్ఠానం ఈ ప్రాంతవాసులకు మంచి నాయకులను అందించారని, రాబోయే స్థానిక ఎన్నికలు భారీ మెజార్టీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు దళిత రత్న అవార్డు గ్రహీత కొర్రేల మహేందర్, కాంతరావు దూర్గే, గుంజే చిన్నయ, షేక్ అహ్మద్ పాల్గొన్నారు.

వ్యవసాయ కార్యదర్శిపై కేసు నమోదు

యువకుడి ఆత్మహత్యాయత్నం

రైతుపై దాడి.. విధుల నుంచి సస్పెన్షన్

అంబులెన్స్‌కు తప్పని తిప్పలు

వివరాలు 7వ పేజీలో....

రైతు సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

- పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ఉద్యమిస్తోందని, వారి హక్కుల సాధనకు చేసిన పోరాటలతో ప్రభుత్వాలు దిగివచ్చి కొనుగోళ్లల్లో ఉన్న షరతులను ఎత్తివేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న అన్నారు. పత్తి, సోయా కొనుగోళ్లపై ఉన్న ఆంక్షలను ఎత్తి వేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. ముందుగా మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు చిత్రాలతో కూడిన ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసి పార్టీ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞులు తెలిపారు. అనంతరం టపాసులు పేల్చి పోరాటంతోనే ప్రభుత్వాలు దిగివచ్చాయని చెప్పారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న మాట్లాడుతూ.. నెల రోజులుగా రైతులు ఆరుగాళం శ్రమించి పండించిన పంటలను కొనుగోళు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కొర్రీలు పెట్టాయన్నారు. దీనిపై బీఆర్ఎస్ ఉద్యమించడంతో ప్రభుత్వాలు దిగి వచ్చి సోయా, పత్తిపై ఉన్న ఆకాంక్షలు, షరతులను ఎత్తివేశాయని తెలిపారు. సోయా ఏడు క్వింటాళ్లు కొనుగోలు చేస్తామని వేలిముద్రలు షరతులు విధించారన్నారు. దాన్ని ఎత్తివేసి ఏడు క్వింటాళ్ల స్థానంలో పది క్వింటాళ్లు, వేలిముద్ర స్థాయంలో ఓటీపీ విధానం తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అజయ్, యూనిస్ అక్బనీ, అశోక్, తిరుపతి, సాజిదొద్దీన్, కలీం, స్వామి, ఫెరోజ్, తదితరులు పాల్గొన్నారు.



క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

డీసీసీ అధ్యక్షుడికి ఘన స్వాగతం

నేరడిగొండ, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో నూతన అధ్యయనం మొదలైంది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ) వెలువరించిన తాజా నియామకాల్లో సీనియర్ నాయకుడు డాక్టర్ నరేష్ జాదవ్‌ని ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడిగా నియమించింది. ఈ మేరకు మండలంలోని రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన డాక్టర్ నరేష్ జాదవ్‌కి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి పూలమాలలతో సన్మానించారు. బాణసంచా కాల్చుతూ, జై కాంగ్రెస్ నినాదాలతో ఆ ప్రాంతాన్ని హోరెత్తించారు. అక్కడి నుంచి భారీ ర్యాలీగా ఆయనను జిల్లా కేంద్రానికి తీసుకు వెళ్లారు. కాగా, డాక్టర్ నరేష్ జాదవ్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా కొనసాగుతున్నారు. నూతన బాధ్యతల స్వీకరణ అనంతరం నరేష్ జాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ నర్సయ్య, నాయకులు మల్లేష్, ప్రఫుల్ చందర్ రెడ్డి, వసంత్ రావ్, నరేష్ రెడ్డి, చంద్రశేఖర్, సంజీవ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బోథ్ రూరల్: నూతన డీసీసీ అధ్యక్షుడు జాదవ్‌నరేష్‌ను ఆదివారం బోథ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరడిగొండ మండలంలోని టోల్‌ప్లాజా వద్ద ఘనంగా స్వాగతించి సన్మానించారు. పార్టీ నియోజకవర్గ సేవాదళ్ ఇన్‌చార్జీ సల్లరవి జిల్లా రైతు నాయకులు బూర్గుల మల్లేష్, సీనియర్ నాయకులు ప్రవీణ్, రాజశేఖర్, మాజీ ఎంపీటీసీ షేక్ నాజర్, తదితరులున్నారు.



రోల్‌మామడ టోల్‌ప్లాజా వద్ద నరేష్ జాదవ్‌కు స్వాగతం పలుకుతున్న నేరడిగొండ మండల నాయకులు

ఇళ్లపై నుంచి విద్యుత్ తీగలు

● ఫిర్యాదు చేసినా.. పట్టించుకోని సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది ● సాయిలింగి వాసులకు తప్పని తిప్పలు

తలమడుగు, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని సాయిలింగి గ్రామంలో ఇళ్లపై నుంచి ప్రమాదకరంగా విద్యుత్ తీగలు ఉన్నాయని, వాటిని తొలగించాలని పలుమార్లు గ్రామస్థులు సంబంధిత విద్యాశాఖ అధికారుల ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏచిన్న పాటి గాలి దుమారం వచ్చినా.. విద్యుత్ తీగలు తెగి పడితే పెద్ద ప్రమాదమే జరిగే అవకాశం ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పలుమార్లు సంబంధిత విద్యా శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా.. హామీ ఇస్తున్నారే తప్ప ఇప్పటి వరకు వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు పేర్కొన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఇంటిపై నుంచి ఉన్న విద్యుత్ తీగలు తొంలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



సాయిలింగ గ్రామంలో తోట చిన్న నరసింహులు ఇంటిపై నుంచి ప్రమాదకరంగా వెళ్తున్న విద్యుత్ తీగలు


ఇచ్చోడలో అవగాహన కల్పిస్తున్న జన విజ్ఞాన వేదిక సభ్యులు

మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలి

● జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్

ఇచ్చోడ, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): మంత్రాలు, మాయలు నమ్మొద్దని, ప్రజలు మూఢ నమ్మకాలు, మూడ విశ్వాసాలకు దూరంగా ఉండాలని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నూతుల రవీందర్ అన్నారు. ఆదివారం ఇచ్చోడ మండల కేంద్రంలోని ఏస్సీ కాలనీలో ఆయన పర్యటించారు. శనివారం రోజు కాలనీలోని ఓ చోట అడ్డదిడ్డమైన ముగ్గులు వేసి అందులో పసుపు కుంకుమ, నిమ్మకాయలు, గుడ్డుతో పాటు తదితర వస్తువులు ఉంచి ఏవరో క్షుద్రపూజలు చేస్తున్నారని ఓ వార్త సామాజిక మాధ్యమంలో వైరల్‌గా మారింది. విషయం తెలుసుకున్న జన విజ్ఞాన వేదిక సభ్యులు ఆదివారం అక్కడికి చేరుకుని అలాంటివి ఈ రోజుల్లో ఏమీ లేవని ఉన్నదంతా సైన్స్ ఒక్కటేనన్నారు. కాలనీవాసులు ఏలాంటి భయాందోళనలకు గురికావద్దని, కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. నిజంగా అలా పూజలు చేసి ఉన్న నిమ్మకాయలు ఉండి ఉంటే తమ ముం దే ఆ నిమ్మకాయలు, గుడ్లను జనవిజ్ఞాన వేదిక సభ్యులు తిని చిపించేవారన్నారు. ఇలాంటి సంఘటనలు కేవలం భయపెట్టడానికి చేస్తారని అలాంటి వాటికి ఏలాంటి శక్తులు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పెంటపర్తి ఉశన్న, నాయకులు గంగన్న, శ్యాంసుందర్, కాలనీ పెద్దలు అన్నెల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

జామ మసీదు షెడ్డు నిర్మాణానికి నిధులు

నేరడిగొండ, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని స్థానిక జామ మసీదులో షెడ్డు నిర్మాణానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నిధులు మంజూరు చేయించినందుకు మైనారిటీ సోదరులు ఎమ్మెల్యేకు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జామ మసీదులో మైనారిటీ మత పెద్దలు, కమిటీ సభ్యులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో గల మసీదుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, రాథోడ్ సజన్, దేవేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, అభిరామ్ రెడ్డి, మైనారిటీ మత పెద్దలు, మసీదు కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ డీసీసీ అధ్యక్షుడికి సన్మానం

ఉట్నూర్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామకమైన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏఎంసీ వైస్‌చైర్మన్ జైవంత్‌రావు, నాయకులు దాసండ్ల ప్రభాకర్, అరికెళ్ల శోక్, అన్సారీతో పాటు తదితరులు సన్మానించి బొజ్జుపటేల్‌కు శుభాకాంక్షలు తెలిపారు.


ఉట్నూర్‌లో ఎమ్మెల్యే బొజ్జుపటేల్‌ని సన్మానిస్తున్న నాయకులు

సీఎం సహాయనిధి పథకం పేదలకు వరం

● మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖడే ఉత్తం

ఇంద్రవెల్లి, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): సీఎం సహాయనిధి పథకం పేదల పాలిట వరమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖడే ఉత్తం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డు కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారుడికి అందజేశారు. మండలంలోని బుర్సన్ పటార్ గ్రామానికి చెందిన బాలేరావ్ రాహుల్ ఆస్పత్రి ఖర్చుల కోసం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఎమ్మెల్యే సహకరించడంతో సీఎం సహాయ నిధి పథకం కింద మంజూరైన రూ.33 వేల చెక్కును ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాంబ్లే ఉత్తం, సావంత్ లహందాస్, సోమోరే నాగోరావు, ఎండీ మసుద్, తదితరులు పాల్గొన్నారు.


చెక్కును అందజేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖడే ఉత్తం

ఫ్యాషన్ షోలో చిన్నారి ప్రతిభ

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): ఇటీవల హైదరాబాద్‌లో లుక్స్ మోడలింగ్ ఏజెన్సీ కౌశల్ మంద ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యాషన్ షో ఆడిషన్స్‌లో ఆదిలాబాద్ పట్టణానికి చెందిన కొంకటి ఇతిక్ష పాల్గొని ప్రతిభ కనబరిచారు. వచ్చే నెల 26, 27న జరిగే సెమీస్, ఫైనల్ పోటీలకు ఎంపిక కావడం పట్ల ఆదివారం పలువురు అభినందనలు తెలిపారు. షోలో న్యాయ నిర్ణేతలు అరియానాగ్‌లోరి, దీప్తి శ్రీరంగ, ఐశ్వర్య వ్యవహరించారు. షోలో ఎంపిక అవడం చాలా సంతోషంగా ఉందని ఇతిక్ష, ఆమె తల్లి తండ్రులు తెలిపారు.


కౌశల్ మంద నుంచి ప్రశంసలు పొందుతున్న ఇతిక్ష

ఓటరు జాబితా ప్రదర్శన

ఇంద్రవెల్లి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఓటరు జాబితాలను వార్డుల వారీగా ప్రచురించి ఆయా పంచాయతీ కార్యాలయ నోటీస్ బోర్డుపై ఆదివారం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ ఈవో సంజీవ్ రావు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్న ఈవో సంజీవ్ రావు


మత్తడిగూడ గ్రామ పంచాయతీ కార్యాలయం

ప్రకటనలకే.. నజరానాలు!

(5వ పేజీ తరువాయి...)

తిప్ప, చించిధరి, అల్లికోరి, అసోద, బజార్‌హత్నూర్‌లో 11, బేలలో 7, భీంపూర్‌లో 15, బోథ్‌లో 11, ఇచ్చోడలో 5, గుడిహత్నూర్‌లో 9, జైనథ్ మండలంలో 6, నేరడిగొండలో 16, సిరికొండలో తొమ్మిది, తలమడుగులో 16, తాంసిలో 8 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లను ఏకగ్రీవంగా ప్రజలు ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా సర్పంచ్‌లను ఎన్నుకుంటే గ్రామాల అభివృద్ధికి లక్షల రూపాయ ల నిధులు వస్తాయని ప్రజలు ఆశించారు. కానీ ప్రభుత్వం నజరానాలు ఇవ్వక పోవడంతో ప్రభుత్వ ప్రకటనపై ప్వరజలు కన్నెర్ర చేశారు.

ప్రకటన కార్యరూపం దాల్చేనా?!

ప్రభుత్వం గ్రామ పంచాయతీల ఎన్నికల నిర్వహణకు కసరత్తు ప్రారంభించడంతో ప్రభుత్వం మరోసారి ఏకగ్రీవ పంచాయతీలకు రూ.10 లక్షల నజరానా ఇస్తామని ప్రకటించడంతో ప్రజలు పాలకుల ప్రకటనలు కార్యరూపం దాలుస్తాయా? అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఆశలతో గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లను ఏకగ్రీవం గా ఎన్నుకుంటే.. గత ప్రభుత్వం నిధులు ఇవ్వకపోగా, ప్రజా ప్రభుత్వం సైతం రెండేళ్లుగా నిధులు ఇవ్వలేదని, ఎన్నికల ప్రకటన రాగానే రూ.10 లక్షలు ఇస్తామంటూ ప్రకటన చేయడం విస్మయా న్ని కలిగిస్తోందని ప్రజలు అంటున్నారు. ప్రజలకు ప్రభుత్వం భరోసా ఇచ్చి ఏకగ్రీవ పంచాయతీల కోసం అధికార పక్షానికి చెందిన నాయకులు కృషి చేయాలని ప్రజలు అంటున్నారు.

ప్రజలకు భరోసా కల్పించాలి

: జుగాదిరావు, మాజీ సర్పంచ్, కన్నాపూర్



ప్రజలు ఎంతో ఆశతో కన్నాపూర్ పంచాయతీలో తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కానీ ప్రభుత్వం ప్రకటించిన నజరానా ఇవ్వక పోవడంతో ఆశించిన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేక పోయాం.

నజరానా ఇస్తామన్నారు.. ఇవ్వలేదు

: మడావి యశోదబాయి, మాజీ సర్పంచ్, మత్తడిగూడ



మత్తడిగూడ గ్రామ పంచాయతీ ప్రజలు తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రభుత్వం నజరానా ఇస్తామంటే ప్రజలు ఎంతో ఆశతో గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయ ని ఆశించారు. కానీ నిధులు ఇవ్వక పోవడంతో ప్రజలు ప్రభుత్వ ప్రకటనలను నమ్మడం లేదు.

ఘనంగా ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక మార్గంలో పయనిస్తూ ప్రశాంత జీవనం గడపాలని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. పట్టణంలోని శాంతినగర్‌లోని శివపంచాయన సహిత అభయాంజనేయ స్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా నిర్వాహకులు ఆయనకు సాదరంగా స్వాగతం పాలికారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు చేసి వారి ఆశీర్వచనలు స్వీకరించారు. ఆధ్యాత్మిక మార్గంలో పయనిస్తూ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం పట్ల మాజీ మంత్రి జోగు రామన్న అభినందనలు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆలయాల నిర్మాణానికి విశేష ప్రాధాన్యత కల్పించినట్లు ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. కార్యక్రమంలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

విలీన విద్య విభాగంలో
తాత్కాలిక ప్రతిపాదికన ఉద్యోగాలు

నిర్మల్ రూరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో గల విలీన విద్య విభాగంలోని భవిత కేంద్రాల యందు వికలాంగ విద్యార్థుల సేవల కోసం ఫిజియోథెరపిస్ట్, స్పీచ్ థెరపిస్ట్, ఆయా ఉద్యోగాలకు అర్హత గల జిల్లా అభ్యర్థుల నుండి 2025-26 విద్యా సంవత్సరానికి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న పత్రిక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు ఫారాలతో పాటు అర్హత గల ధ్రువీకరణ జిరాక్స్ పత్రాలు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు జత చేసి వాటిని డిసెంబరు ఒకటో తేదీ లోపు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

రిజర్వేషన్ ఫలితాలపై నేతల స్పందన

నర్సాపూర్(జి), నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): కొత్తగా ప్రకటించిన రిజర్వేషన్‌ల పట్టికలో నర్సాపూర్(జి) మేజర్ గ్రామ పంచాయతీ అన్‌రిజర్వ్ (యూఆర్) కావడంతో ముస్లిం నాయకుడు రహమత్ అలీ సంతోషం వ్యక్తం చేశారు. మరోవైపు చాక్‌పల్లి గ్రామ పంచాయతీ ఎస్సీ మహిళకు రిజర్వ్ కావడంతో మాజీ వైస్ ఎంపీపీ మ్యాదరి లక్ష్మీ స్పందించారు. ఆమె డా. బీఆర్. అంబేద్కర్ ఆశయాలతో మళ్లీ సర్పంచ్‌గా పోటీ చేసి ప్రజలకు సేవ చేస్తానని ప్రకటించారు. మ్యాదరి లక్ష్మీ గతంలో సర్పంచ్‌గా ఓడిపోయిన చాక్‌పల్లి గ్రామ ఎంపీటీసీగా గెలిచి, ఐదేళ్ల వైస్ ఎంపీపీగా సేవలు అందించానని గుర్తు చేశారు.

రాధా స్వామి ఆధ్వర్యంలో
ఉచిత మెగా వైద్య శిబిరం


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

నిర్మల్ రూరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): రాధాస్వామి సత్సంగ్ నిర్మల్ బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని వెంకటాపూర్‌లో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్, దంత వైద్య నిపుణులు, పిల్లల వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, స్త్రీ వైద్య నిపుణులు, న్యూరాలజీ వంటి అన్నిరకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో వైద్యులు రోగులకు అవసరమైన వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. కాలనీ వాసులు సుమారుగా 300 మందికి ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రెడ్డి, పోల సుధాకర్, జల్దా రాజేశ్వర్, నూనె నరేందర్, ఎస్. భీమన్న, ఎస్.గంగాభూషణ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్మూర్‌లో స్వచ్ఛభారత్

ఆర్మూర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణం జిరాయత్ నగర్‌లోని బీసీ బాలికల వసతి గృహం ఆవరణలో ఆదివారం ఆర్మూర్ మహాత్మా స్వచ్ఛంద సంస్థ ఆధ్వ ర్యంలో శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహం ఆవరణ, పరిసరా ప్రాంతాల్లో పెరిగిన పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలను తొలగించి శుభ్రం చేశారు.

ఖానాపూర్‌లో రోడ్డు వెడల్పు పనులు పునఃప్రారంభం

● బాధితులతో నేరుగా మంతనాలు జరిపిన ఎమ్మెల్యే

ఖానాపూర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : ఖానాపూర్ పట్టణంలో 2022లో అర్ధాంతరంగా నిలిచిపోయిన రోడ్డు వెడల్పు పనులు ఆదివారం పునఃప్రారంభమయ్యాయి. ఉదయం ఎమ్మెల్యే సహా అధికార యంత్రాంగం సమక్షంలో ఈ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ... గత కొంతకాలంగా నేరుగా బాధితులతో మాట్లాడి వారి నిర్మాణాలను తొలగించేందుకు ఒప్పించినట్లు పేర్కొన్నారు. రోడ్డు వెంబడి ఇళ్లను కోల్పోతున్న వారు కోర్టును ఆశ్రయించడంతో న్యాయపరమైన సమస్యలు తలెత్తి ఆగిపోయిన పనులను తిరిగి ప్రారంభించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఖానాపూర్ పట్టణంలో నాలుగు కిలో మీటర్ల మేరకు రోడ్డు వెడల్పు పనులు నిర్వహించేందుకు గతంలో రూ.15 కోట్లు మంజూరైనట్లు మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ తెలిపారు. కాగా 2022లో 1.2 కిలో మీటర్ల మేరకు రోడ్డు వెడల్పు పనులు పూర్తి చేయగా మిగతా పనులు న్యాయపరమైన చిక్కులతో ఆగి పోయి నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం పను లను ప్రారంభించి గత కాంట్రాక్టర్‌తోనే పనులను ముందుకు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. సాయిబాబా ఆలయం నుంచి పోలీస్ స్టేషన్ వరకు ఇరు వైపులా 50 ఫీట్లు, తెలంగాణ తల్లి చౌరస్తా నుంచి మస్కాపూర్ కల్వర్టు వరకు ఇరువైపులా 33 ఫీట్ల చొప్పున రోడ్డు వెడల్పు పనులు కొనసాగుతాయన్నారు. ఇదివరకే రోడ్డును ఆనుకొని నిర్మాణాలు ఉన్న వారందరికీ నోటీసులు జారీ చేశామన్నారు. వారే తమ నిర్మాణాలను తొలగించుకుంటామని ఎమ్మెల్యేకు గడువు కోరిన నేపథ్యంలో సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు వీలైనంత త్వరగా రోడ్డు వెడల్పు పనులను కొనసాగి స్తామ న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొనికెని దయానంద్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజురా సత్యం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు కడార్ల గంగనర్సయ్య, కల్వకుంట్ల నారాయణ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కావలి సంతోష్, కౌన్సిలర్ కిషోర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జన్నారపు శంకర్, గంగాధర్, షౌకత్ పాషా, జహీర్, తదితరులున్నారు.


రోడ్డు వెడల్పు పనులను పరిశీలిసస్తున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

హిడ్మా ఎన్‌కౌంటర్‌పై
న్యాయ విచారణ జరిపించాలి

● న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్

కడెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : గత నెల 28వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని ఓ షెల్టర్‌లో ఉంటున్న హిడ్మాను అతని సహచరులను ఓ వ్యక్తి ఇచ్చిన సమాచారంతో పట్టుకున్న ఆంధ్ర పోలీసులు మారేడుమిల్లి అడవుల్లోకి తీసుకెళ్లి నిరాధుయుల్ని అతి కిరాతకంగా హత్య చేశారని, ఈ బూటకపు ఎన్కౌంటర్‌ను సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ త్రీవం గా ఖండిస్తుందని, దేశంలో ఖనిజ సంపదల కోసం మోదీ, అమిత్‌షాలు రక్తపుటేరులు పారిస్తున్నారని ఖనిజ సంపదలను దోచుకోవడానికి అడవుల నుండి ఆదివాసీలను వెళ్లగొట్టుటకు అనేక మందిని బూటకపు ఎన్‌కౌంటర్ల పేరిట హత్యలు చేస్తున్నారని సునారికారి రాజేష్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి అన్నారు. మరింత మందిని నిరాయుధుల్ని హత్య చేసే అవకాశం ఉందని వారిని వెంటనే కోర్టులో ప్రవేశపెట్టాలని, ఈ హత్యలను ఆపి వేసి సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాల్సిందిగా సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ డిమాండ్ చేస్తుందని, ఈ బూటకపు ఎన్కౌంటర్లను, క్రూరమైన హత్యాకాండలను ప్రజలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామిక వాదులు అందరూ ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

రెంజల్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మొబిన్ ఖాన్ అన్నారు. ఆదివారం తాడ్‌బిలోలిలో సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు అనారోగ్యానికి గురి కావడంతో వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులు అందించామన్నారు. మాజీ మండలాధ్యక్షుడు సాయిరెడ్డి, యూత్ కాంగ్రెస్ బోధన్ అసెంబ్లీ అధ్యక్షుడు కార్తీక్ యాదవ్, రామాలయ చైర్మన్ శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు నర్సయ్య, మాజీ ఎంపీటీసీ నర్సయ్య, నాయకులు ఖుద్దుస్, బుక్క గంగాధర్, జుట్టు పోశెట్టి, అశోక్, సద్దాం, షఫీ, షేర్‌ఖాన్, నారాయణ తదితరులున్నారు.

తిరుగు ప్రయాణంలో
ప్రమాదాలకు గురవుతున్న వాహనాలు

బోథ్, నవంబర్23 (ఆంధ్రజ్యోతి): ప్రతిరోజు అర్ధరాత్రి పూట ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుంది. రాత్రిపూట తనిఖీలు లేక పోవడంతో లారీల వారు ఇసుకను అక్రమ రవాణా చేస్తున్నారు. ఆదివారం తెల్లవారు జామున బోథ్ ఎక్స్‌రోడ్డు వద్ద జరిగిన లారీ ప్రమాదం డ్రైవర్ నిద్రమత్తే కారణమని పరిశీలకులు అంటున్నారు. రాత్రంతా వాహనాలు నడిపి తిరిగి వెళ్తుండగా ప్రమాదం జరిగిందని పలువురు పేర్కొంటున్నారు.

భద్రాచలం, మహారాష్ట్ర నుంచి రవాణా...

ఇసుకను కొంత మంది లారీల యజమానులు అక్రమంగా తరలిస్తున్నారు అన్న విమర్శలు వస్తున్నాయి. ఆదివారం తెల్లవారు జామున ఎక్స్‌రోడ్ వద్ద జరిగిన లారీ ప్రమాదంలో ఓ లారీ సోనాల మండల కేంద్రంలో ఇసుకను ఖాళీ చేసి వెళ్లి పోతుండగా ఈ దుర్ఘటన చోటు చేసుఉందని అంటున్నారు. రోడ్డు పక్కన తన లారీని ఆపి ఓ డ్రైవర్ మూత్రవిసర్జనకు వెళ్లిన సమయంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుందని పలువురు పేర్కొంటున్నారు.

రాత్రంతా నడిపి...

సుదూర ప్రాంతాల నుంచి ఇసుకను తీసుకువచ్చిన లారీల డ్రైవర్లు ఇంటికి వెళ్లాలన్న తొందరలో అర్ధరాత్రి పూట వాహనాల నడుపుతూ తిరుగు ప్రయాణంలో ప్రమాదాల భారిన పడుతున్నారని అంటున్నారు. అర్ధరాత్రి పూట పోలీసు అధికారులు అక్రమ రవాణాపై దృష్టి సారించినట్లయితే వ్యాపారానికి స్థిరపడే అవకాశంతో పాటు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉంటాయని అంటున్నారు.

బోథ్ క్రాస్‌రోడ్ వద్ద ప్రమాదాలకు గురైన లారీలు


ఘనంగా పంచముఖి
హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన

- పలువురు ప్రముఖుల ప్రత్యేక పూజలు


పంచముఖి హనుమాన్ క్షేత్రంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

ఖానాపూర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): పట్టణ శివారులోని హనుమాన్ జంక్షన్ ప్రాంతంలో శ్రీశ్రీశ్రీ పంచముఖి ఆంజనేయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవంగా సాగింది. ఈ వేడుకలకు భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్, విగ్రహ దాత మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం సహా పలువురు ప్రముఖులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి తరలివచ్చిన భక్తులకు ఎటువంటి ఇక్కట్లు కలుగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఆర్యవైశ్య సంఘ కార్యవర్గ అభినందన సభకు హాజరైన ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి


ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

నిర్మల్ చైన్‌గేట్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): నిర్మల్ పట్టణంలో ఇటీవల ఎన్నికైన ఆర్యవైశ్య నూతన కార్యవర్గ సభ్యులు అభినందన సభకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా సంఘ సభ్యులు ఎమ్మెల్యేకి బుధవార్‌పేట్ చౌరస్తా నుంచి నాయుడు వాడ వరకు బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సంఘ సభ్యులు తెలిపిన సమస్యలను వీలైనంత మేరకు పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంఘ సభ్యులు ఎమ్మెల్యేని వాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు ఆమెడ శ్రీధర్, జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్, ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, నాయకులు మేడిసెమ్మె రాజు, జిల్లా బీజేవైఎం అధ్యక్షులు ఒడిసెల అర్జున్, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, తాజా మాజీ కౌన్సిలర్ సాధం అరవింద్, జుట్టు దినేష్, గిల్లి విజయ్ తో పాటు ఆర్యవైశ్య సంఘ నూతన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

లంబాడాలను తొలగించే వరకు
ఆదివాసీల ధర్మయుద్ధం

- జాతి కోసం ముందు ఉంటాం : ఎమ్మెల్యేలు
- వేలాదిగా తరలివచ్చిన ఆదివాసీలు
- ధర్మ యుద్ధసభ సక్సెస్

ఉట్నూర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): చట్టబద్ధ లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలంటూ ఆదివాసీ సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ధర్మ యుద్ధం ద్వారా ఆదివాసీ గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. ఆదివాసీ సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉట్నూర్ మండల కేంద్రం లోని ఎంపీడీవో గ్రౌండ్‌లో నిర్వహించిన ఆదివాసీల ధర్మ యుద్ధం మహాసభకు ఉమ్మడి జిల్లా నుంచి కాకుండా భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల గిరిజనులతో పాటు మహారాష్ట్ర మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి కూడా ఆదివాసీ గిరిజన సంఘాల ప్రతినిధులు తరలి వచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మబొజ్జు పటేల్ మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆశీర్వాదం వల్ల తాను ఎమ్మెల్యే అయ్యానని, అదే విధంగా నిర్మల్ డీసీసీ అధ్యక్షుడిగా ఎంపిక చేశారు. అని ఫలితంగా సమావేశానికి సకాలంలో రాలేక పోయానని అన్నారు. అంబేద్కర్ సిద్ధాంతాన్ని తాను గౌరవిస్తానని, సమస్యలు వచ్చినప్పుడు దేశం వైపు ఉంటారా, జాతివైపు ఉంటారా అన్నదానికి తాను జాతి వైపే ఉంటానన్నారు. 35సంవత్సరాలుగా అయిన పరిష్కారం కాలేదన్నారు. సమావేశంలో పాల్గొనని మాజీఎంపీ సోయంబాపురావును, ఎంపీ గోడం నగేష్‌ను, మాజీ ఎమ్మెల్యే సక్కును నిర్మించాల్సిన అవసరం లేదన్నారు. సుప్రీంకోర్టు నుంచి ప్రభుత్వాలకు నోటీసులు వచ్చినట్లు ఆదివాసీ నాయకులు చెబుతున్నారని, రెండు రోజుల క్రితమే తాను ప్రభుత్వ ప్రతినిధులతో, ప్రభుత్వ కార్యదర్శితో మాట్లాడానని, నోటీసులకుజవాబులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. నిండు శాసన సభలో రాష్ట్రంలో లంబాడాలు ఆదివాసుల మధ్య ఉన్న సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని కోరనన్నారు. ఆదివాసుల్లో రాజకీయ చైతన్యం ఇంకా రాలేదని, లంబాడీలు రాజకీయ చైతన్యం పుణికి పుచ్చుకున్నారని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం తరహాలో చట్టసభలలో చర్చించే విధంగా రాజకీయ చైతన్యం పొందాల్సిన అవసరం ఉందన్నారు. ఏదైనా సమస్య పరిష్కారం కావాలంటే చట్టసభలలో సంపూర్ణ మద్ధతు కావాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్యం బ్రతకాలంటే పోరాటాలు జరగాలని నమ్ముతారన్నారు. ఆదివాసీ సంఘాల నాయకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వద్దకు వెళ్దామని, సమస్యను ఆయన దృష్టికి తీసుకు వెళ్దామని అన్నారు. ఆదివాసుల హక్కుల రక్షణ కోసం ప్రభుత్వంలోఉండి కూడా అధికారులను నిలదీస్తున్నానని అన్నారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలలో, విద్య అవకాశాలలో, రాజకీయ పదవులలో ఆదివాసులు నష్టపోతున్నారని,ప్రభుత్వం దిగి రావాలంటే ఆదివాసులు ఐక్యమత్యంతో ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. లంబాడాలను ఎస్టీ జాబితాలో చేర్చించి అనాటి కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు.మాజీ ఎంపీ సోయంబాపురావు, మాజీ ఎమ్మెల్యే సక్కు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. జీసీసీ చైర్మన్ కోట్నాక్ తిరుపతి మాట్లాడుతూ.. ఆదివాసులు వలస వాదులు కాదని లంబాడాలు గుర్తించాలన్నారు.



కొమ్మునృత్యం ప్రదర్శిస్తున్న భద్రాద్రి కొత్తగూడెం ఆదివాసులు

ఆదివాసీలకు ఉద్యోగాలు కల్పించాలి

ఆదివాసీ సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉట్నూర్‌లో నిర్వహించిన ఆదివాసీ గిరిజనుల ధర్మ యుద్ధం సభ సక్సెస్ అయింది. 1950లో ఆదివాసీ 9 తెగలను మాత్రమే ప్రభుత్వం గిరిజనులుగా గుర్తించిందని, 1976లో లంబాడీలు, సుగాలిలు ఎస్టీ జాబితాలోకి వచ్చి ఆదివాసుల ప్రయోజనాలు దండుకుంటున్నారని ఆరోపించారు.సుప్రీంకోర్టు ఇచ్చిన నోటీసుపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాల్సి ఉన్న పట్టించుకోవడం లేదన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ల పూర్తి అయినప్పటికి ఇంకాగిరిజన గ్రామాలకు కరెంట్, రోడ్లు, మంచి నీటి సౌకర్యం లభించడం లేదన్నారు. 1976 నుంచి మోసపోతున్న ఆదివాసులకు ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సీబీఎస్ సిలబస్ ప్రవేశ పెట్టాలని రాష్ట్ర సిలబస్‌లో ఆదివాసులకు ఉద్యోగ అవకాశాలు లభించడం లేదన్నారు. చట్టసభలలో ఉన్న ఆదివాసీ ఎంపీ, ఎమ్మెల్యేలు శాసనసభలలో,పార్లమెంట్‌లో చర్చించి ఆదివాసులకు న్యాయం జరిగేలా లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించేలా ప్రయత్నాలుచేయాలన్నారు. ఈసందర్భంగా జరిగిన సభలో ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రంసుగుణ, జీసీసీ చైర్మన్ తిరుపతి, గోడంగణేష్, పురుకబాపురావు,పెందూరుదాదిరావు, కోట్నాక్‌విజయ్,బురుసాపోచయ్య, సట్లఅశోక్, డాక్టర్‌చందు, పెందూర్‌గోపి, పెందూరు ప్రభాకర్, తొడసం శ్రీనివాస్, పుయిక సుదర్శన్, ఆడహనుమంతరావు, పంద్రాజీవంతరావు,అనకదేవేందర్,సెడ్మకిరామారావు,పెం దూరు పుష్పారాణి,సంధ్యారాణి,కుమ్రవెంకటమ్మ, కొమ్రవిఠల్‌రావు,త్రిమూర్తి,సీతారాంపాల్గొన్నారు.



ధర్మ యుద్ధం కార్యక్రమంలో అభివాదం తెలుపుతున్న ఆదివాసీ సంఘాల రాష్ట్ర నాయకులు

ఆదివాసీ ధర్మ యుద్ధంలో తీర్మానాలు

చట్టబద్ధత లేని లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలంటూఉట్నూర్‌లో ఆదివారం నిర్వహించిన ఆదివాసీ ధర్మయుద్ధంలో తీర్మానం చేశారు.ఎన్‌ఐటీ,నీట్, జేఈఈ వంటి కేంద్ర విద్య అవకాశాలలో లంబాడీలనుఎస్టీలుగా పరిగణించరాదు.ఏజెన్సీప్రాంతాల్లోనిఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో స్థానికఆదివాసులకే అవకాశాలు ఇవ్వాలి.పీసీచట్టం షెడ్యూల్‌ప్రాంతంలో నివాసం ఉంటున్న లంబాడీలను ఎస్టీజాబితా నుంచి తొలగించాలి అంటూ తీర్మాణాలు ప్రకటించారు.

పోలీసుల నిర్బంధంలో ఉట్నూర్..

ఆదివారం ఆదివాసీ సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్మయుద్ధం సభ సందర్భంగా పోలీసులు ముందు జాగ్రత్తగా పోలీసులు ఉట్నూర్ పట్టణాన్ని నిర్బంధించారు.ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని వ్యాపారసంస్థలు కూడా బంద్ పాటించాయి. అడిషనల్ డీజీ మహేశ్ భగవత్‌తో పాటు కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌస్‌ఆలం, ఆదిలాబాద్ ఎస్పీఅఖిల్ మహాజన్, ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్‌సింగ్, ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్‌రెడ్డి, నాగేందర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆదివాసీ గిరిజనుల ధర్మయుద్ధం సభ పోలీసుల గట్టి బందోబస్తు మధ్య ప్రశాంతంగా జరగడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు.

అంబులెన్స్‌కి తప్పని తిప్పలు



బోథ్‌లో బస్సు రావడంతో ఇరుక్కుపోయిన అంబులెన్స్

బోథ్‌రూరల్,నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): బోథ్ మండల కేంద్రం లోని ప్రధాన రోడ్డు రోజు రోజుకు అన్యాక్రాంతమవుతున్నది. అక్రమణలను పట్టించుకునే వాడు లేక పోవడంతో ఖాళీ స్థలాలను కొంత మంది అక్రమించుకుని అద్దెకు ఇస్తుండగా మరికొంత మంది జీవించేందుకు వివిధ రకాల దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. దీంతో ఉదయం సాయంత్రం పూటరోడ్డు రద్దీగా మారడంతో వచ్చిపోయే వాహనాల వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

మురికి కాలువలు మూసివేసి

మండల కేంద్రంలో మెయిన్‌రోడ్డు పైన మురికి కాలువలను మూసివేసి కొంత మంది వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేసుకున్నారు. వాస్తవానికి అనుమతి లేకుండా అడ్డగోలుగా నిర్మించుకుంటున్న అక్రమాలపై అధికార యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరించడంతో వచ్చి పోయే వాహనాల వారికి ఇబ్బందులు తప్పడం లేదు. పంచాయతీ అధికారులు ఈ విష యంలో చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు అన్న విమర్శలు వస్తున్నాయి.

వాటర్ ట్యాంకు వద్ద ఇబ్బందులు

మెయిన్ రోడ్డు నుంచి మరలపెల్లి వెళ్లే రూట్లో రోడ్డుకిరువైపులా వివిధ వ్యాపార వర్గాల వారీతో పాటు ఇండ్ల యజమానులు మురికి కాలువలను అక్రమించుకుని నిర్మాణాలు చేపట్టారు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో రోగులకు అవసరమైన అంబులెన్స్ రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. హాస్పిటల్ మూలమలుపు వద్ద ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ వద్ద ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అధికారులు అక్రమణలపై దృష్టి సారించి రవాణా మెరుగు పరచాలని కోరుతున్నారు.

సాగులో మొక్కజొన్న..రికార్డులో పత్తి

బీంపూర్,నవంబరు23 (ఆంధ్రజ్యోతి)ప్రభుత్వ అధికారులు ఏ కార్యక్రమమైనా క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలిస్తే వాస్తవాలు తెలుస్తాయి కానీ ఇంటి వద్దనే కూర్చొని నివేదికలు పంపిస్తే ఇబ్బందులు రైతులకు తప్పవు అన్నారు.బీంపూర్ మండలం లోని పిప్పల్కోటి, నిపాని,తాంసి(కే) గ్రామశివార ప్రాంతంల్లో జరిగింది ఇదే.పిప్పల్కోటి గ్రామంలో రైతులు సుమారు ఐదు వందల ఎకరాల్లో మొక్కజొన్న పంటలు సాగు చేశారు. వ్యవసాయ విస్తరణ అధికారులు పంట పొలానికి వెళ్లి ఏపంట సాగు చేశారో పూర్తి వివరాలు నమోదు చేయాలి కానీ ఈ గ్రామంలో మొక్కజొన్న రైతులను విస్మరించి ఇష్టాను సారంగా నివేదికలు పంపడంతో ఇప్పుడు మొక్కజొన్న రైతుల పరిస్థితి కుడిదిలో పడిన ఎలుకగా మారింది. ప్రభుత్వానికి అమ్ముదం అంటే వ్యవసాయ అధికారులు మొక్కజొన్నపంట సాగును నమోదు చేయలేదు. దీనితో మొక్కజొన్న రైతులు ఎవరికి అమ్ముకోవాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముకుందాం అంటే ఒక్కోరైతు క్వింటాల్‌కి ఎనిమిది వందల నుంచి వెయ్యి రూ పాయల వరకు నష్టపోవాల్సి వస్తుంది. దీనితో రైతులు తీవ్ర మనోవేదనకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జ్యోకం చేసు కొని మొక్కజొన్న వేసిన రైతులకు పరిగణలోకి తీసుకొని గిట్టు బాటు ధర వచ్చేలా అమ్ముకు నేందుకు అవకాశం కల్పించాలని మొక్కజొన్న రైతులు కోరుతున్నారు. లేనిపక్షంలో వ్యవసాయశాఖ కార్యాలయాన్ని ముట్టడి చేసేందుకు కూడా వెనకడబోమని హెచ్చరించారు.



మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధంగా ఉన్న మొక్కజొన్న

మొక్కజొన్న వేశాం పత్తి అని రాశారు



నాకున్న 10 ఎకరాల వ్యవసాయ భూమి ఖరీఫ్‌లో మొక్కజొన్న సాగు చేశాను ఇప్పుడు అమ్ముకుందాం అంటే ప్రభుత్వం కొనేందుకు సిద్ధంగా లేదు. ప్రైవేట్ వ్యాపారులకు అమ్ముదం అంటే క్వింటాల్‌కి రూ.800 నష్టం పోవాల్సి వస్తుంది. వ్యవసాయ అధికారులు మాపంట చేనుకు రాలేదు తాను మొక్కజొన్నసాగు చేస్తే పత్తి సాగు చేయటం రాయడంతో తాను మొక్క జొన్నను ఎక్కడ అమ్ముకోవాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నాను. తాను పండించి మొక్కజొన్న కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలి.

- షేక్‌దాది సాబ్, పిప్పల్‌కోటి, భీంపూర్ మండలం

సోనాల మండలంలో 12 గ్రామ పంచాయతీలకు రిజర్వేషన్లు జాబితా

బోథ్, నవంబరు23 (ఆంధ్రజ్యోతి): నూతనంగా ఏర్పాటైన సోనాల మండలంలో అధికారులు ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు పోటీ చేసేందుకు అర్హులైన రిజర్వేషన్ల జాబితాను విడుదల చేశారు. చింతలబోరి దేవులానాయక్ తండా ఎస్టీ జనరల్‌కు కేటాయించగా గన్‌పూర్ కేశవ్‌గూడ పార్డీబి గ్రామాలకు ఎస్టీ మహిళలకు కేటాయించారు. వజ్జర్, సాకెర ఎస్టీ జనరల్‌కు కేటాయించగా కోటకే ఎస్టీ మహిళకు కేటాయించగా గుర్రాలతండా ఎస్సీ జనరల్‌కు కేటాయించారు. గుట్టపక్క తండా పార్డీకె జనరల్‌కు కేటాయించారు. ఇక మండల కేంద్రమైన సోనాల జనరల్ మహిళకు కేటాయించడం జరిగింది. ఇక పల్లె పోరు రసవత్తరంగా మారే అస్కారం ఉంది.

కలెక్టర్‌కు సన్మానం

మావలనవంబరు 23(ఆంధ్రజ్యోతి): రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ అవార్డు స్వీకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీరాజర్షిషాను పీఆర్‌టీయూ తెలంగాణ ఉపాధ్యాయ సంఘం తరపున సన్మానించారు. ఇందులో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కనక అభిమాన్, విట్టల్ గౌడ్ ,రాష్ట్ర కార్యదర్శి మోహన్ సింగ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు దాసరి బాబన్న, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆడే నూర్‌సింగ్, నర్ర నవీన్ యాదవ్, జిల్లా కోశాధికారి ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ రాజర్షిషాను సన్మానిస్తున్న దృశ్యం

క్రైం సమాచారం

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

నర్సాపూర్(జి),నవంబరు 23(ఆంధ్రజ్యోతి):నర్సాపూర్(జి) ప్రాంతం నుంచి ఆదివారం గుండంపల్లి ఎక్స్‌రోడ్డు విషాదానికి వేదికైంది. జరిగిన ఘోరరోడ్డు ప్రమాదంలో మొత్తం నలుగురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు.వారి ప్రాణాలునిలబెట్టడానికి స్థానికులు, వైద్య సిబ్బంది చేసిన ప్రయత్నం అభినందనీయం.వివ రాల్లోకి వెళ్తేస్థానిక యువకు డు షకీల్ తన ద్విచక్రవాహనం పైవెళ్తుండగా నిర్మల్ వైపు నుంచి వస్తున్న మరొక బైక్‌ను (మహారాష్ట్రకుచెంది న దిల్‌కుమార్, పటాస్ ఉన్న బైక్) ఎదురుగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదంజరిగింది.ప్రమాదాన్ని చూసిన వెంటనే స్థానికులు వెంటనే 108అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అంబులెన్స్ సిబ్బంది ఆనంద్ (ఈఎంటీ), రణవీర్ (పైలెట్) వేగంగా చేరుకుని గాయాలతో బాధపడుతున్న బాధితులకు అక్కడికక్కడే ప్రాథమిక చికిత్స అందించారు. వెంటనే నలుగురి ని నిర్మల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తర లించారు. అయితే ప్రమాదంలో షకీల్‌కు తలకు తీవ్రగాయాలు కావడంతో అతన్ని మె రుగైన చికిత్స కోసం నిజామాబాద్‌కు తరలించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తు తం గాయపడిన వారందరికీ ఆసు పత్రిలో చికిత్స కొనసాగుతోంది.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దృశ్యం

వ్యవసాయ కార్యదర్శిపై కేసు నమోదు

ఆదిలాబాద్‌టౌన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో జైనథ్‌కు చెందిన సంద మహేష్ అనే రైతుతో మద్యం తాగి దుర్భాషలాడి గొడవకు దారితీసిలా ప్రవర్తించిన వ్యవసాయ కార్యదర్శికేంద్ర పండరితో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు టూటౌన్ సీఐ నాగరాజు తెలిపారు. నిందితునిపై అర్ధరాత్రి డ్రంకెన్‌డ్రైవ్‌లో తనిఖీ చేయగా మద్యం తాగినట్లు తెలిసిందన్నారు. మద్యం తాగి రైతులతో ఇష్టారీతిగా ప్రవర్తించే వారిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

తేలిన సర్పంచ్ రిజర్వేషన్లు

బోథ్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): బోథ్ మండలంలోని 21 గ్రామ పంచాయతీల రిజర్వేషన్‌లు ఆదివారం అధికారులు తేల్చివేశారు. ఎస్టీ జనరల్ స్థానాలు కంటేగాం కరత్వాడ, పాట్నాపూర్ నాగాపూర్, అందూర్ సాంగ్వి గ్రామాలు కాగా ఎస్టీ మహిళలకు మరలపెల్లి, నిగిని చింతగూడ, పిప్పల్‌ధరి గ్రామాలకు కేటాయించారు. ఇక కనుగుట్ట బీసీ మహిళకు రిజర్వుగా కౌట బి గ్రామానికి బీసీ జనరల్‌కు కేటాయించారు. ఎస్సీకి బోథ్ గ్రామ పంచాయతీనిమహిళకు కేటాయించగా కుచ్లాపూర్ ఎస్సీ జనరల్ కేటాయించారు. జనరల్ బీర్లాగొంది జనరల్ ధనూర్ మహిళ మంద బోగుడ జనరల్ నక్కలవాడ జనరల్‌కు కేటాయించారు.

అయ్యప్ప ఆలయ నూతన కార్యవర్గం ఎన్నిక

ఆదిలాబాద్‌టౌన్,నవంబరు 23(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రవీంద్ర నగర్‌లోని హరిహర ధర్మ క్షేత్రం ఆలయ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆలయ ప్రధాన తంత్రి దామోదర గురుస్వామి, అసిస్టెంట్ సంతోష్‌కాపూర్కర్‌లతో పాటు.గౌరవ అధ్యక్షుడిగారవీందర్, ఉపగౌరవ అధ్యక్షుడిగా తోట శ్రీనివాస్, అధ్యక్షుడిగాఅశోక్ లను ఎన్నుకున్నారు.

రోడ్లపై మురికి నీరు

- మురుగు ఇలా ఉంటే ఎలా గురూ..!
- పట్టించుకోని అధికారులు
- అదుపుతప్పి జారిపడుతున్న వాహనదారులు



రహదారిపై పారుతున్న మురుగునీరు



రఘునాథ్‌పూర్‌లో..

ఇచ్చోడ/బోథ్‌రూరల్,నవంబరు, 23 (ఆంధ్రజ్యోతి):ఇచ్చోడ మండల కేంద్రంలోని సిరిచెల్మ చౌరస్తా నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు మురుగు పరుగు పెడుతోంది.రోడ్లపై దాదాపుగా ఆరకిలో మీటరు మేర పారుతుండడంతో దుర్వాసన వస్తోంది. ఇచ్చోడ మండల కేంద్రం నుంచి జామిడి, గేర్జం, చించోలి, జల్దా, దరంపూరి, మేడిగూడ, మాన్కాపూర్, కేశవపట్నం, మల్యాల, నర్సాపూర్,సిరిచెల్మ, గుండాల, ఎల్లమ్మగూడ తదితర గ్రామాలకు ఈ రహ దారే ప్రధాన మార్గం. నిత్యం ఈ దారిచుట్టే ప్రజలు తిరుగాతునే ఉండడం,పరిసరాప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రి, ఓప్రైవేటుకళాశాల, వ్యాపార దుకాణ సముదాయాల ముందు నుంచి మురుగు ఏరులై పారుతున్న, ఆదుర్వాసనకు ముక్కుమును‌కు పోతున్నాభరిస్తున్నామే తప్పపట్టించుకునే నాధుడే కరువయ్యాడని స్థానికులుకోరుతు న్నారు. నిత్యం వందల సంఖ్యలో ఈ దారి గుండా వాహనాలు నడుస్తునే ఉంటాయి.ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పిజారీ పడుతున్నారు. పగుళ్లపట్టిన రోడ్డుపై ఈసమస్య తీవ్రంగా ఉంటోంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపై మురుగునీరు రాకుండా తగుచర్యలు చేపట్టాలని మండల ప్రజలు కొరుతున్నారు.బోథ్‌మండలంలోని రఘునాథపూర్ ప్రధాన రహ దారి పై మురికి నీరు ప్రవహిస్తున్నది.రోడ్డు పక్కన మురికి కాలువ లేక పోవడంతో నీరంతా రోడ్డుపై ప్రవహిస్తున్నది.అయితే అధికారులు రోడ్డు మధ్యలో పైప్‌వేయించినట్లయితే నీరు రోడ్డుపై రాకుండా ఉంటుందని గ్రామస్థులు అంటున్నారు.అధికారులు ఈ దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

యువకుడి ఆత్మహత్యాయత్నం



చికిత్స పొందుతున్న నగేష్

ఆదిలాబాద్ రూరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ మండలంలోని బంగారుగూడ గ్రామానికి చెందిన నగేష్(18) అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించారు వివరాల్లోకి వెళ్తే బంగారుగూడకు చెందిన రాహుల్ ఆటో నడుపుతూ జీవనం గడుపుతున్నాడు. ఆటో నడిపిన డబ్బులు ఇంట్లో ఇవ్వదేందని తండ్రి రాహుల్ రోజు గొడవపడేవాడు. దీంతో గొడవలతో విసిగిపోయిన నగేష్ పురుగుల మందు తాగాడు. డాక్టర్ల సూచన మేరకు ప్రథమ చికిత్స చేసి అతనిని రిమ్స్‌కు తర లించినట్టు అంబులెన్స్ ఈఎంటీ రవి తెలిపారు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు తెలిపారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Adilabad branch, agreed to accord loan to Borrower : BOLLU HEMALATHA W/o. BOLLU ASHOK R/o H.NO : 3-4-174, Tilak Nagar, District. Adilabad, Property Holder : BOLLU RAJA REDDY S/o. VITTAL, R/o H.NO: 3-4-174, Tilak Nagar, District. Adilabad. R/o, by mortgage of the schedule property mentioned below. The above prospective loanee agreed to create first charge against property mentioned below in favour of my client company. If any person having any title, claim, or objection of what so ever nature may put forth their claims before me within 7 days of this notice. The objection raised afterwards shall be deemed to be "Waived" and not binding on my client company and my client shall proceed further for according above loan.

SCHEDULE

The House bearing No. 3-1-183/I/8/4, on Plot No.21, Measuring 40'x60'. out of which 30'x40' = 1200 Sq.Fts = 133.3 Sq.Yards = 111.46 Sq.Mtrs. South Portion, Out of RCC Roofed Ground Floor Built up area 72.53 Sq.Mtrs, & RCC Roofed First Floor Built up area 72.53 Sq.Mtrs. In Sy.No.23/B, Situated at Revenue Village Adilabad, Locality Tilak nagar, Mandal & District Adilabad. Within the limits of Municipality adilabad. Within the jurisdiction of District, Sub-District and Registration District of Adilabad

Bounded by :

East: Plot No.22, **West**: Road, **North**: Remaining Plot No.(21) of Bollu Rajanna **South**: Plot No.37.

Sd/- BIPIN KUMAR PATEL Advocate, Adilabad. Cell: 9440005500

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Adilabad branch, agreed to accord loan to Borrower & Property Holder : BOLLAPELLI SATHISH GOUD S/o. SHANKAR GOUD R/o, H.NO : 3-32, Main Bazar, Ichoda, District. Adilabad. R/o, by mortgage of the schedule property mentioned below. The above prospective loanee agreed to create first charge against property mentioned below in favour of my client company. If any person having any title, claim, or objection of what so ever nature may put forth their claims before me within 7 days of this notice. The objection raised afterwards shall be deemed to be "Waived" and not binding on my client company and my client shall proceed further for according above loan.

SCHEDULE

All that the Open place admeasuring 30 Guntas = 32670 sq fts = 3630 Sq.Yards = 3035.14 Sq Mtrs, In Sy.No.189/u2, After Nala Conversion Sy.No.189/u2/1. Situated at Village Tamsi (B), Mandal Tamsi, District Adilabad. Within the jurisdiction of District, Sub-District and Registration District of Adilabad

Bounded by :

North: : Others:Agri of Church, **South:** Others: Plot No.25, **East**: Road, **West** : Others:Bommetha Mohan Reddy

Sd/- BIPIN KUMAR PATEL Advocate, Adilabad. Cell: 9440005500

రైతుపై దాడి.. విధుల నుంచి సస్పెన్షన్

ఆదిలాబాద్‌టౌన్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో రైతుపై దాడికి పాల్పడి దూషించిన ఘటనలో ఇద్దరు అధికారుల ను సస్పెండ్ చేశారు. సీసీటీవీ ఫుటేజ్‌ను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం కలెక్టర్ రాజర్షిషా ఆదేశాల మేరకు గుడిహత్నూర్ పీఏసీఎస్ సెక్రటరీ పండరీ, మన్నూరు పీఏసీఎస్ సెక్రటరీ వెంకటిను విధుల నుంచి సస్పెండ్ చేయడమే కాకుండా ఏడు రోజుల వేతనం నిలిపివేసినట్లు జిల్లా సహకార అధికారి మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రకృతి ఒడిలో అద్భుతం అయ్యప్ప ఆలయం



అయ్యప్ప స్వామి ఆలయం

ఇచ్చోడ,నవంబరు,23(ఆంధ్రజ్యోతి):శీతాకాలం వేల ప్రకృతి తన సొగసులు చూపిస్తూ ఆహ్లాద పరుస్తుంది. శీతాకాలంలో కురిసే మంచు వల్ల ప్రకృతి మసక వెలుతురులో అద్భుతంగా కనుల విందుగా కనిపిస్తుంది.ఆదివారంఉదయం మంచు దుప్పటిలో శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయం కనివిందు చేసింది. పూర్తిగా మంచుతో కప్పుకున్న ఆహరిహర సుతుడి అయ్యప్ప ఆలయ పరిసరాల్లో పొగ మంచుతో ఈ దృశ్యం ఆవిష్కృతమైంది.

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
CUB TRUST AND EXCELLENCE SINCE 1904
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001.
ఇ-మెయిల్ ఐడి: crmd@cityunionbank.in,
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

ప్రచురణ - డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద ప్రకటన- అకనాలెడ్జ్‌మెంట్ డ్యూతో రిజిస్టర్ పోస్ట్ ద్వారా **01.11.2025**న పంపబడినది మరియు అది అందరిచే తిరిగి పంపబడినది. అందువలన ఈ ప్రకటన ఇవ్వబడుతున్నది.

నం.1) మెస్సర్స్ హరి కృష్ణ ఏజెన్సీస్, (ప్రాతినిధ్యం వహిస్తున్న దీని యజమాని చిటికేశి భూమన్న) డి.నం.5-35/6, బస్టాండ్, ఖానాపూర్, నిర్మల్- 504203. నం.2) శ్రీ చిటికేశి భూమన్న, తండ్రి చిటికేశి బుచ్చయ్య, ఇ.నం.18-117/1, విద్యానగర్, ఖానాపూర్, నిర్మల్- 504203. నం.3) శ్రీమతి చిటికేశి కనకలక్ష్మి, భర్త చిటికేశి భూమన్న, ఇ.నం.18-117/1, విద్యానగర్, ఖానాపూర్, నిర్మల్- 504203. నం.4) శ్రీ చిటికేశి హరి కృష్ణ, తండ్రి చిటికేశి భూమన్న, ఇ.నం.18-117/1, విద్యానగర్, ఖానాపూర్, నిర్మల్- 504203.

డియర్ సర్/ మేడమ్,

విషయం: మెస్సర్స్ హరి కృష్ణ ఏజెన్సీస్ పేరున సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, నిర్మల్ శాఖలో రుణఖాత / ఓవర్‌డ్రాఫ్ట్.

రుణఖాతా నం.512020010027676 నిమిత్తం **29.10.2025** నాటికి **రూ.44,06,406/- (రూపాయలు నలభై నాలుగు లక్షల ఆరువేల నాలుగు వందల ఆరు మాత్రమే)** లను నం.1 నుండి 4 అయిన మిమ్మల్ని ఉమ్మడిగా మరియు విడి విడిగా, 512020010027676 కొరకు సంవత్సరానికి **11.45%** వంతున తదుపరి వడ్డీతో అదనంగా **2.00%** అపరాధ వడ్డీ (కాంపౌండ్ చేయబడినది), **30.10.2025** నుండి చెల్లింపు తేదీ వరకు నెలవారీ వాయిదాలతో చెల్లించమని కోరుతూ SARFAESI యాక్ట్ క్రింద **01.11.2025**న బ్యాంక్ ప్రకటన జారీ చేసినది. **మీకు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపబడినది మీ అందరిచే తిప్పి పంపబడినది.**

అందువలన, రుణఖాతా నం.512020010027676 నిమిత్తం **రూ.44,06,406/- (రూపాయలు నలభై నాలుగు లక్షల ఆరువేల నాలుగు వందల ఆరు మాత్రమే)** లను నం.1 నుండి 4 అయిన మిమ్మల్ని ఉమ్మడిగా మరియు విడి విడిగా, 512020010027676 కొరకు సంవత్సరానికి **11.45%** వంతున తదుపరి వడ్డీతో అదనంగా **2.00%** అపరాధ వడ్డీ (కాంపౌండ్ చేయబడినది), **30.10.2025** నుండి చెల్లింపు తేదీ వరకు నెలవారీ వాయిదాలతో ఈ ప్రకటన తేదీ నుండి **60 రోజుల్లోగా** తిరిగి చెల్లించాల్సిందిగా మేము ఇందుమూలంగా మరోసారి కోరడమైనది. లేనిచో దిగువ షెడ్యూలులో ఇవ్వబడిన సెక్యూర్డ్ అస్తులపై సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ హక్కులు వినియోగించుకొనుట బ్యాంకుకు తప్పనిసరి అవుతుంది. బ్యాంక్‌కు అందుబాటులోని ఏవేని ఇతర హక్కులు/పరిష్కారాలకు ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ ప్రకటన ప్రచురించబడినది/ జారీచేయబడినది.

మా బ్యాంక్‌కు తనఖాపెట్టబడిన స్థిరాస్తి
షెడ్యూలు-ఎ : (శ్రీ చిటికేశి భూమన్న, తండ్రి చిటికేశి బుచ్చయ్యకు చెందిన ఆస్తి)

నిర్మల్ జిల్లా-504203, ఖానాపూర్ మండలం, ఖానాపూర్, తిమ్మాపూర్, TSRTC బస్టాండ్ సమీపాన గల 330.00 చ.అ.లు = 36.66 చ.గ.ల విస్తీర్ణ సర్వే నం.125లో ప్లాట్ నం.39 పై మునిసిపల్ నం: 5-35/6 గల ముల్గి. **సరిహద్దులు:** ఉత్తరం: ప్రభుత్వ పాఠశాల, దక్షిణం: 40 అ.ల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నం.40, పశ్చిమం: ప్లాట్ నం.38. సేల్ డీడ్ నం.784/1990, సబ్-రిజిస్ట్రేషన్ కార్యాలయం, నిర్మల్.

మా బ్యాంక్‌కు తాకట్టుపెట్టబడిన చరాస్తులు
షెడ్యూలు-బి

మెస్సర్స్ హరి కృష్ణ ఏజెన్సీస్, డి.నం.5-35/6, బస్టాండ్, ఖానాపూర్, నిర్మల్- 504203 వద్ద స్టోర్ చేయబడిన అన్ని స్టాకులు మరియు గూడ్స్

ప్రదేశం: కుంబకోణం, తేది:24.11.2025 — అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు




ఖానాపూర్‌లో సత్యసాయి చిత్రపటానికి పూజ చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు



భైంసాలో విద్యార్థులకు స్వెట్టర్లు పంపిణీ చేసిన సత్యసాయి సభ్యులు

నిర్మల్‌చైన్‌గేట్/ఖానాపూర్/భైంసా,నవంబరు23 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ పట్టణంలోని పెన్షనర్ల సంఘ భవనంలో ఆదివారం పుట్టపర్తి సత్య సాయిబాబా శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సత్యసాయి సేవా ట్రస్ట్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని సత్యసాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..సత్యసాయి బాబా చేసిన సేవలను కొనియాడారు. అలాగే ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్నసామాజికసేవా కార్యక్రమాలను అభినందించారు. అనంతరం పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెమొంటోలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ జయంతి ఉత్సవాలకు హాజరైన వారికి సాయిదీక్ష సేవా సమితి అధ్యక్షులులక్కడ జగన్మోహన్‌రెడ్డి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈపెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంసీ లింగన్న, సత్యసాయి సేవా ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు భీమ్ సేన్, ట్రస్ట్ సభ్యు లు, విద్యార్థులు పాల్గొన్నారు. సత్యసాయి బాబా శత సంవత్సర జన్మదినవేడుకలను ఆదివారం ఖానాపూర్‌లో ఘనంగా నిర్వహించారు.స్థానిక ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో సత్యసాయి భజన మం డలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ హాజరై సత్యసాయి బాబా చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీచైర్మన్ భూమన్న, వైస్ చైర్మన్ మాజీద్, ఆత్మకమిటీ చైర్మన్ తోట సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుదయానంద్,పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్,మాజీమున్సిపల్ చైర్మన్‌లురాజురా సత్యం, అంకం రాజేందర్,సత్యసాయి భజన మండలి కన్వీనర్ చిక్యాల రత్నాకర్ రావు, చింతపండు సత్తయ్య సహా పలువురు మాజీ సర్పంచ్‌లు,మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

భైంసా పట్టణంలో ఆదివారం పుట్టపర్తి శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. భైంసా సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో వేకువ జాము వేళలో ప్రారంభమైన శత జయంతి వేడుకలు రాత్రి వరకు కన్నుల పండువగా కొనసాగాయి. ఉదయం ఇక్కడి సత్యసాయి సేవా సమితి కార్యాలయంలో ఓంకారం , సుప్రభాతం, నగర సంకీర్తనతో వేడుకలు ప్రారంభమయ్యాయి. సేవా సమితి వివిధ కేంద్రాలలో భారీగా అన్నదాన కార్యక్రమాలు, వసతి గృహాల్లోని విద్యార్థులకు చద్దర్లు, వివేకానంద అవాసంలోని విద్యార్థులకు స్వెటర్లను పంపిణీ చేశారు. సాయంత్రం వేళలో సేవా సమితి కార్యాలయంలో ఓంకారం భజన, ఊయల సేవా, కేక్ కటింగ్, హారతి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమాల్లోన్న పలువురు ప్రముఖులు సత్యసాయి మనుషుల్లో దేవుడిగా శాశ్వత స్థానం ఏర్పర్చుకున్నారని పేర్కొన్నారు. మానవ సేవయే మాధవ సేవ అని బోధించడమే కాకుండా అచరణలో అమలుపరిచిన మహనీయుడని తెలిపారు. విస్తృత సేవా కార్యక్రమాలతో దేవుడిగా అందరి హృదయాల్లో ముద్ర వేసుకున్నాడని వివరించారు. ప్రేమ ద్వారా ఏదైనా సాధించవచ్చని సత్యసాయిబాబా నిరూపించారని కొనియాడారు. ప్రభుత్వాలు చేయలేని,సాధించలేని పనులను సత్యసాయి ట్రస్టు నేరవేర్చిందని వెల్లడించారు.



బ్రహ్మాన్‌గాం గ్రామ బీసీ జేఏసీ కమిటీ ఎన్నిక

ముథోల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బ్రహ్మాన్‌గాం గ్రామ బీసీ జేఏసీ కమిటీని ఆదివారం ఎన్నుకున్నట్లు ఆ కమిటీ సభ్యులు తెలిపారు. గౌరవ అధ్యక్షుడిగా పి.జగదీష్, అధ్యక్షుడిగా రాజుల పెద్ద రాజు, ఉపాధ్యక్షులు నేరెళ్ల లక్ష్మణ్, ఓనికర్ రాములు, ప్రధాన కార్యదర్శి మేర గణేష్, యోగేష్, సహాయ కార్యదర్శిగా కుమ్మరి సాయన్న, చాకలి సాయన్న, కోశాధికారిగా సాయినాథ్, సలహాదారులుగా మధుసూదన్, బీరన్న, సహాయ సలహాదారులుగా హరీష్, గంగాధర్, రఘునాథ్, సాయన్న, యోగేష్, రాజేష్, ప్రవీణ్, రవికిరణ్, చిన్న బీరన్న, లక్ష్మీనారాయణలు ఎన్నికైనట్లు తెలిపారు.

కష్టాల కడలిలో సోయా రైతులు

● ఆంక్షలతో నిలిచిన కొనుగోళ్లు



కొనుగోలు కేంద్రానికి రైతులు తెచ్చిన సోయా బస్తాలు

కుభీర్, నవంబరు 23(ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ ప్రారంభం నుంచే విత్తనాలు రసాయణ ఎరువులు కొనుగోలులో నానా ఇబ్బందులు పడి రైతులు అధిక వర్షాల కారణంగా ఆశించిన దిగుబడులు రాక వచ్చిన కొద్ది పాటి సోయా దిగుబడులను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించాలంటే ఇబ్బందులు తప్పడం లేదని ఆవేదన చెందుతున్నారు. బయట మార్కెట్‌లో విక్రయించాలని చూస్తున్న రైతులకు దళారుల తక్కువ ధరతో పాటు హడతి, హమాలి, కట్టి పేరుతో భారీగా దోచుకుంటున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో నేడు, రేపు అంటూ వారం రోజులు కొనుగోలు చేయడం లేదు. ఈ విషయమై సంబంధిత పీఏసీఎస్, సీఈవో ఎగ్గాం క్రాంతికుమార్‌ను వివరణ కోరగా రైతుల నుంచి కొనుగోలు చేసిన 6000 సోయా బస్తాలను లారీల్లో బోధన్ గిడ్డంగికి తరలించగా నాణ్యత లోపం ఉన్నాయని అక్కడి నాఫెడ్ అధికారులు తిరిగి లారీలను కుభీర్ కొనుగోలు కేంద్రానికి పంపారని దీంతో కొనుగోళ్లను నిలిపివేశామన్నారు.


ఘనంగా ఎన్‌సీసీ డే



ఎన్‌సీసీ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

నిర్మల్ రూరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని రవి ఉన్నత పాఠశాలలో ఆదివారం 77వ ఎన్‌సీసీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రాణి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్‌సీసీ క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలను విద్యార్థుల్లో పెంపొందించే గొప్ప వేదిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో కేర్ టేకర్ సాకేత్, కృష్ణవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాకారం దిశగా.. సదర్మాట్ బ్యారేజీ



నిర్మాణం పూర్తయిన సదర్మాట్ బ్యారేజీ



విద్యుత్ సామాగ్రిని క్రేన్ సహాయంతో తరలిస్తున్న దృశ్యం

- చివరి దశకు చేరిన నిర్మాణ పనులు
- పూర్తయిన గేట్ల నిర్మాణం
- కొనసాగుతున్న నీటి నిల్వ ట్రయల్స్
- ప్రస్తుతం ప్రాజెక్టు ఎఫ్ఆర్ఎల్‌లో 40 శాతం నీటి నిల్వ
- ప్రాజెక్టు వద్ద ముమ్మరంగా సాగుతున్న విద్యుత్ పనులు

ఖానాపూర్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): ఖానాపూర్, కడెం ప్రాంత రైతాంగాన్ని ఆదుకునేందుకు ఖానాపూర్ మండలంలోని మేడంపల్లి అ వుల్లో నాటి నిజాం హయాంలో 1890-91 సంవత్సరంలో గోదావరి నది ప్రవాహానికి అడ్డంగా నిర్మాణం చేసిన సదర్మాట్ ఆనకట్ట రెండు మండలాల రైతాంగానికి జీవనాధారంగా ఉండేది. కాగా కాలక్రమేన గోదావరి నదిపై ఎగువన ఎస్ఆర్ఎస్‌పీ నిర్మాణం చేపట్టడంతో సదర్మాట్‌కు ఆశించిన స్థాయిలో నీరందక ఈ ప్రాంత రైతాంగం ఏళ్ల తరబడిగా బ్యారేజీ నిర్మాణం కోసం నిరీక్షించారు. ఈ నిరీక్షణకు తెరదించుతూ గత ప్రభుత్వం ఆనకట్టకు ఏడు కిలో మీటర్ల ఎగువన నిర్మల్ నియోజకవర్గంలోని పొన్కల్ వద్ద సదర్మాట్ బ్యారేజీ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఆ పనులను ప్రస్తుత ప్రభుత్వం వచ్చాక వేగవంతంగా పూర్తి చేసి ఈ ప్రాంత రైతాంగం చిరకాల వాంఛను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం ప్రాజెక్టు పనులు చివరి దశకు చేరుకున్న నేపథ్యంలో డిసెంబరు నెలలో ప్రాజెక్టు పనులను పూర్తిచేసి సీఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించేలా అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

చివరి దశకు చేరిన ప్రాజెక్టు నిర్మాణ పనులు..

నిర్మల్ నియోజక వర్గంలోని పొన్కల్ వద్ద చేపట్టిన సదర్మాట్ బ్యా రేజీ నిర్మాణ పనులు చివరి దశకు చేరు కున్నాయి. రూ. 676 కోట్లతో నిర్మాణం చేపట్టిన సదర్మాట్ బ్యారేజీ పూర్తిస్థాయి నీటి మట్టం 276 మీటర్లు, నీటి నిల్వ సామర్థ్యం 1.58 టీఎంసీల కెపాసిటీతో నిర్మాణం చేశారు. ఈ బ్యారేజీకి మొత్తం 55 గేట్లను అమర్చారు. 55 గేట్ల నిర్మాణం పూర్తి చేసి ప్రస్తుతం ప్రాజెక్టు వద్ద రూ. 16 కోట్లతో విద్యుత్ పనులు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు.

ఆయకట్టు రైతుల ఆనందం..

సదర్మాట్ ప్రాజెక్టు నిర్మాణ పనులు చివరి దశకు చేరిన నేపథ్యంలో నిర్మల్, జగిత్యాల జిల్లాలోని సదర్మాట్ ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



సదర్మాట్ వద్ద పనులను పరిశీలిస్తున్న అధికారుల బృందం (ఫైల్)

నీటి ప్రవాహానికి అడ్డంకి

కాగా పాత ఆనకట్ట వద్ద కాకుండా ఏడు కిలో మీటర్ల ఎగువన బ్యారేజీ నిర్మాణంతో సదర్మాట్ రైతుల నుంచి ప్రత్యేక కెనాల్ నిర్మాణం చేయాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

డిసెంబరు రెండో వారంలో సదర్మాట్‌కు సీఎం రాక...

సదర్మాట్ బ్యారేజీ పనులు చివరి దశకు చేరిన నేపథ్యంలో మిగిలిన విద్యుత్ పనులను సైతం యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని ప్రభుత్వం నుంచి అధికారులకు ఆదేశాలు అందినట్లు చెబుతున్నారు. రానున్న ప్రజా పాలన వేడుకల్లో భాగంగా నిర్మల్ జిల్లాకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిసెంబరు రెండో వారంలో సదర్మాట్ బ్యారేజీని సందర్శించనున్నట్లు కాంగ్రెస్ శ్రేణులు చెబుతున్నాయి.

విద్యుత్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి...

● రాథోడ్ సురేందర్, డీఈఈ, సదర్మాట్



సదర్మాట్ బ్యారేజీ వద్ద ప్రస్తుతం విద్యుత్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గేట్ల నిర్మాణం పూర్తి కావడంతో ఎన్‌డీఎస్‌ఏ సూచన మేరకు ప్రాజెక్టులో నీటి నిల్వ ట్రయల్స్ కొనసాస్తున్నాం. ఇప్పటివరకు 40 శాతం నీటి నిల్వ విజయవంతమైంది.



అమ్మవారి సన్నిధిలో పిల్లలకు అక్షరాభ్యాసం జరిపిస్తున్న భక్తులు

బాసర సరస్వతి అమ్మ వారి ఆలయానికి భక్తుల తాకిడి

బాసర, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): చారిత్రక బాసర సరస్వతి అమ్మ వారి నిలయం ఆదివారం భక్తులతో పోటెత్తింది. మరో రెండు మూడు రోజుల్లో మూడాలు ఉండడంతో, సెలవు దినం, సరస్వతి అమ్మవారి జన్మ నక్షత్రం (మూలా నక్షత్రం) వంటి పర్వదినాలు కలిసి రావడంతో ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగున ఉన్న మహారాష్ట్ర నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

● అక్షర శ్రీకార పూజలకు భారీగా రద్దీ

తమ పిల్లలకు అక్షర శ్రీకారం పూజలు (అక్షరాభ్యాసం) జరిపించేందుకు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు బాసరకు చేరుకున్నారు. ఉదయం 7 గంటల నుంచే ఈ పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. రెండు ప్రత్యేక మండపాల్లో సాయంత్రం వరకు భక్తుల రద్దీ కొనసాగింది. దర్శనం, పూజల కోసం భక్తులు క్యూ లైన్లలో మూడు గంటల పాటు వేచి చూడాల్సి వచ్చింది.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ మరియు పోలీస్ అధికారులు పటిష్టమైన భద్రత, ఏర్పాట్లు చర్యలు తీసుకున్నారు.

● పుణ్య స్నానాలతో పులకించిన గోదావరి తీరం

మరోవైపు, గోదావరి నదీ తీరం సైతం భక్త సంద్రంగా మారింది. బాసర చేరుకున్న భక్తులు ముందుగా గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం నది తీరాన ఉన్న శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోదావరి ఒడ్డున గంగమ్మకు మొక్కులు చెల్లించి, భక్తి పారవశ్యంతో తరించారు.

ప్రమాదాల నివారణకు డిఫెన్సివ్ డ్రైవింగే తారక మంత్రం

● జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సారంగాపూర్ ఎస్సై

నిర్మల్ రూరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా డిఫెన్సివ్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో, గ్రామాల్లో, రహదారులపై ప్రయాణిస్తున్న వాహనదారులకు డిఫెన్సివ్ డ్రైవింగ్ ప్రాముఖ్యతను వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలను పాటించడం వలన మనల్ని మనం కాపాడుకోవడంతో పాటు రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చునని పోలీసులు స్పష్టం చేశారు. అంతేకాకుండా మద్యం తాగి వాహనాలు నడపకూడదని, ఒకవేళ అలా నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ప్రతీ ఒక్కరూ రాంగ్ రూట్‌లో వస్తున్న వాహనాలను ముందుగానే గుర్తించాలన్నారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవ్ చేస్తే డ్రైవర్లను దూరం నుంచి గుర్తించి, వారితో సురక్షిత దూరం పాటించాలని తెలియజేశారు. రోడ్డు పక్కన పార్క్ చేసిన వాహనాల డోర్లు అకస్మాత్తుగా తెరిచే అవకాశం ఉన్నందున వాటి నుండి దూరంగా ఉండాలన్నారు. అంతేకాకుండా ట్రాఫిక్ సిగ్నల్ జంప్ చేసే వాహనాలను గమనించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముందున్న వాహనం అకస్మాత్తుగా బ్రేక్ వేస్తే ఢీకొనే ప్రమాదం ఉన్నందున తగినంత దూరం పాటించాలన్నారు. మద్యం తాగి వాహనం నడిపితే ప్రాణాలకు ముప్పే కాకుండా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ అవకాశన కార్యక్రమంలో అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలు, సిబ్బంది పాల్గొని డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాలను, డ్రంక్ అండ్ డ్రైవ్ గురించి అవగాహన కల్పించారు.



సరిపడా హార్వెస్టర్లు లేక రైతుల ఇక్కట్లు

వరి కోతలు.. యంత్రాల కొరత

- మిషన్ల కొరతతో వాడిపోయి నేలకొరుగుతున్న వరి
- ఒకేసారి కోతకు రావడంతో తప్పని తిప్పలు
- చేతికొచ్చిన పంట నేలకొరుగుతున్న వైనం

పెంబి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : రైతులు సాగు చేసిన వరి పంట చేతికి అందడంతో ఇబ్బందిగా మారింది. వరి కోసే హార్వెస్టర్ల కొరత కారణంగా నానా ఇబ్బందులు పడుతున్నారు. చేతికొచ్చిన పంట కోత దశలో నేలకొరుగుతుంటే అన్నదాతలకు ఏం చేయాలో అర్థం కావడం లేదు. మండలంలో చాలా గ్రామాల్లో వరి కోతలు అరకొరగానే కొనసాగుతున్నాయి. ఇంతకు ముందు ప్రతీ ఏడాది ఒకేసారి కోతలకు రాకపోవడంతో హార్వెస్టర్లు అందుబాటులో ఉండేవి. ఈసారి అలాకాకుండా దాదాపు అందరూ రైతులు సాగు చేసిన వరి పంట కోతకొచ్చింది. దాంతో హార్వెస్టర్లకు డిమాండ్ పెరిగిపోయింది. ఈ క్రమంలో మిషన్లు దొరకడం కష్టంగా మారింది. అయితే ఇప్పుడిప్పుడే వరి కోతలు మొదలు పెట్టి ధాన్యాన్ని కల్లాలకు తరలించేందుకు సిద్ధమవుతున్నారు. కొందరు హార్వెస్టర్లు దొరక్కపోవడంతో ఏం చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు.

రైతులపై అదనపు భారం..

గతంలో వరి కోతలు కూలీలతోనే కానిచ్చేవారు. నేడు గ్రామాల్లో కూలీల కొరతతో రైతులు హార్వెస్టర్లపై ఆధారపడడంతో సమయం ఆదా అవుతోంది. ఇదిలా ఉండగా... గత ఏడాది టైర్ల మిషన్‌కు గంటకు రూ. 2,200లు కిరాయి కాగా, చైన్ మిషన్‌కు రూ. 2,500ల నుంచి రూ. 2,800లు తీసుకునేవారు. ఈ ఏడాది టైర్ల మిషన్‌కు రూ. 2,500లు తీసుకుంటున్నారు. చైన్ మిషన్‌కు గంటకు రూ. 3 వేల నుంచి రూ. 3,500ల వరకు వసూలు చేస్తున్నారు. అదేవిధంగా అత్యవసర సమయాల్లో హార్వెస్టర్ల నిర్వాహకులు ఇష్టమొచ్చినట్లు ధరలు పెంచి కోతలకు దిగుతున్నారు.

రెడ్డి సంఘ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



రెడ్డి నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కడెం, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఆదివారం 80 లక్షల వ్యయంతో నిర్మించిన రెడ్డి కుల సంఘం నూతన భవనాన్ని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు. గ్రామంలో రెడ్డి కుల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నూతన భవనం నిర్మించుకోవడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఏఎంసీ చైర్మన్ పడిగెల భూషణ్, కడెం మాజీ జడ్పీటీసీ పి.శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి కుల సంఘం అధ్యక్షులు మల్లారెడ్డి, కోశాధికారి మధుకర్ రెడ్డి, కన్నాపూర్ మాజీ సర్పంచ్ ఎల్. నరేందర్ రెడ్డి, రెడ్డి కుల సంఘం నాయకులు ముసుకు రాజేందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, పి. రాజేశ్వర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, రాధాకృష్ణ రెడ్డి, రెడ్డిపల్లె భూమారెడ్డి, కే.రవీందర్ రెడ్డి, ఎం.శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి, కే. భూమారెడ్డి, రెడ్డి కులస్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో పుట్టపర్తి సత్యసాయి శత జయంతి



సత్యసాయి చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

నిర్మల్ చైన్‌గేట్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : కలెక్టర్ సమావేశ మందిరంలో ఆదివారం పుట్టపర్తి సత్యసాయి శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్డీవో రత్న కళ్యాణి, సేవా సమితి సభ్యులు సత్యసాయి చిత్రపటానికి పూలమాలలు వేసి తమ భక్తిని చాటారు. పలువురు మాట్లాడుతూ... సత్యసాయి సమాజానికి ఎన్నో విలువైన సేవలు చేశారని కొనియాడారు. పేదలకు విద్య, వైద్యం, త్రాగునీరు వంటి సేవలను అందించారని వివరించారు. సేవ, ప్రేమ, కరుణ వంటి అంశాలతో సమ సమాజ స్థాపన కొరకు పుట్టపర్తి సత్యసాయి పాటుపడ్డారని వివరించారు. ఈ జయంతి వేడుకలలో డీవైఎస్‌వో శ్రీకాంత్ రెడ్డి, సత్యసాయి సేవా సమితి అధ్యక్షులు భీమ్ సేన్, కన్వీనర్ హరి చరణ్, సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యకు పోరాడండి...


● ఏలేటి మహేశ్వర్ రెడ్డి



గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ రూరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో నాణ్యమైన విద్యను అందించడానికి తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ కృషి చేయాలని నిర్మల్ ఎమ్మెల్యే, బీజేపీ శాసన సభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. వచ్చే నెలలో హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించే 80 వసంతాల విద్యా సదస్సు గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దర్శనం దేవేందర్, గడ్డం భూమన్న, తాళ్ల చిన్నయ్య పాల్గొన్నారు.

నిర్మల్ జిల్లాలో ప్రశాంతంగా ఎన్ఎంఎంఎస్ పరీక్ష



పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి

నిర్మల్ రూరల్, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ఐదు పరీక్షా కేంద్రాల్లో ఆదివారం ఉదయం 9:30 నుంచి పగలు 12:30 వరకు జరిగిన ఎన్ఎంఎంఎస్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్షల్లో 1043 విద్యార్థులకు గాను 1017 విద్యార్థులు హాజరుకాగా 26 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. హాజరు శాతం 97.5గా ఉంది. పరీక్ష నిర్వహణ కోసం ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్, సెంటర్ లెవెల్ అబ్జర్వర్లను ప్రత్యేకంగా నియమించారు. ప్రతి కేంద్రంలో పోలీసు బందోబస్తుతో పాటు మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచారు. జిల్లాలోని వివిధ పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ మూడారపు పరమేశ్వర్ సందర్శించారు.

రైతులు పాడి పరిశ్రమ వైపు దృష్టి సారించాలి

కుంటాల, నవంబరు 23 : (ఆంధ్రజ్యోతి) : రైతులు వ్యవసా యంతో పాటు పాడి పరిశ్రమ వైపు దృష్టి సారించాలని ముథోల్ ఎమ్మెల్యే రామరావు పటేల్ అన్నారు. ఆదివారం కుంటాల మండలంలోని కల్లూరు గ్రామంలో రూ. 40 లక్షల వ్యయంతో రూర్బన్ నిధులతో నిర్మించిన పాలశీతలీకరణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా వ్యవసాయంలో నష్టం వాటిల్లిన సమయంలో పాడి పరిశ్రమ ద్వారా నష్టాన్ని పూడ్చుకునే అవకాశం ఉంటుందని కావున రైతులు వ్యవసాయంతో పాటు పాడి పశువులను పెంచి పాల ఉత్పత్తి చేయాలని పేర్కొన్నారు. రైతుల పాలను సేకరించేందుకే ఈ శీతలీకరణ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇక్కడి రైతులు పాలను విక్రయించేందుకు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఇక్కడ ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రైతులు నాణ్యమైన పాలను ఈ కేంద్రంలో విక్రయించి లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అప్క గజ్జారాం యాదవ్, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పసుల నవీన్, నాయకులు వెంగల్ రావు, గోవర్ధన్, చిన్నారెడ్డి, గంగాధర్, విజయ డెయిరీ డీడీ నందకుమారి, డిస్ట్రిక్ మేనేజర్ సాయిలు, డిస్ట్రిబ్యూటర్ వెంకటరమణ రెడ్డి, ఉన్నారు.



కల్లూరులో పాల శీతలీకరణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామరావు పటేల్

26 నుంచి రాముగూడలో కబడ్డీ పోటీలు



కరపత్రాలను విడుదల చేస్తున్న ఆదివాసీ నాయకులు

పెంబి, నవంబరు 23 (ఆంధ్రజ్యోతి): భగవాన్ బీర్సా ముండా 150వ జయంతి పురస్కరించుకొని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం టీఏజీఎస్ ఆధ్వర్యంలో పెంబి మండలంలోని రాము గూడ గ్రామంలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నిర్మల్ జిల్లా కార్యదర్శి తొడసం శంభు అన్నారు. ఈ నెల 26 నుంచి పోటీలు ప్రారంభమవుతాయని, మొదటి బహుమతి రూ. 5వేలు, సీల్డ్, రెండో బహుమతి రూ. 3 సీల్డ్, ఎంట్రీ ఫీజ్ రూ.500లు. ఈ పోటీలకు పెంబి మండలంలోని క్రీడాకారులు మాత్రమే పేరు నమోదు చేసుకోవాలన్నారు. క్రీడాకారులకు భోజన సౌకర్యం ఉంటుందని తెలిపారు. కబడ్డీ పోటీల కరపత్రాలను విడుదల చేశారు. క్రీడాకారులు, ప్రజలు, నాయకులు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని కోరారు. పూర్తి వివరాలకు 79810 79047, 63036 14939, 81069 17647 సంప్రదించాలని తెలిపారు.